APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 48 గుంటూరు, మంగళవారం 28 - 10 - 2025 పేజీలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు

# స్పెషల్ ఫోకస్



**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 27 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీలోని రైల్వే ప్రాజెక్టుల పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ(సోమవారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైల్వే ప్రాజెక్టుల పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రైల్వే శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులకి కీలక సూచనలు చేశారు. ఏపీలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి తక్షణం చేపట్టాల్సిన చర్యలు, రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై చర్చించారు సీఎం చంద్రబాబు.నడికుడి - శ్రీకాళహస్తి, గుంటూరు - గుంతకల్, గుణదల, ముస్తాబాద్ బైపాస్, రాయదుర్గ్ - తుముకూరు మధ్య రైల్వేలైన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలో చర్చించారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణాలకు సంబంధించి రైల్వేశాఖకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలని పంపించిందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ప్రస్తుతం ఏపీలో పురోగతిలో ఉన్న రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు చేపట్టాల్సి ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# చంద్రబాబుకు ప్రధాని ఫోన్

- ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని ఫోన్ కాల్
- రాష్ట్రంలో తుఫాన్ ప్రభావంపై మోదీ ఆరా
- కేంద్రం అండగా ఉంటుందని చెప్పిన పీఎం

**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 27 :**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. రాష్ట్రంలో తుఫాన్ ప్రభావం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యల గురించి మాట్లాడారు. తుఫాన్ పరిస్థితిపై ఆరా తీశారు.. కేంద్రం అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం చంద్రబాబు మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్ ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. తుఫాను కదలికలను ప్రతి గంటకూ గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కాల్వ గట్లను పటిష్టం చేసి, పంటలకు నష్టం జరగకుండా చూడాలని.. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని..ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించార.మరోవైపు మొంథా తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో వాతావరణం మారింది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. కాకినాడలో ఉదయం మొదలైన చిరుజల్లులు, 10 గంటల తర్వాత జోరందుకున్నాయి. విశాఖపట్నంలోని మధురవాడలో బలమైన గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. అంటే ఈ ప్రాంతాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక. రాయలసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చారు. ఇది కూడా జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తుంది. మత్స్యకారులకు హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే ఐదు రోజుల పాటు ఎవరూ వేటకు వెళ్లవద్దని సూచించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉంది. అన్ని ఓడరేవుల్లోనూ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. విశాఖపట్నం తీరంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. అలలు చాలా ఎత్తుగా వస్తున్నాయి. దీంతో రుషికొండ, సాగర్‌నగర్ బీచ్‌లను అధికారులు మూసివేశారు. ప్రజలు బీచ్‌లకు వెళ్లడం సురక్షితం కాదని తెలిపారు.తుఫాన్ ప్రభావంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా,ఆస్తి నష్టం వీలైనంత మేరకు తగ్గించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ప్రజలు వదంతులు నమ్మకుండా వాస్తవ సమాచారం తెలుసుకునేందుకు.. అలాగే అవసరమైన సాయం కోసం ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని సూచించారు. స్టేట్ కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070ను.. టోల్ ఫ్రీ నంబర్ 18004250101ను సంప్రదించాలన్నారు. తుఫాన్ హెచ్చరికలతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. తుఫాను ప్రభావిత జిల్లాలకు శాటిలైట్ ఫోన్లు అందించడంతో పాటు బృందాలను సిద్ధం చేసింది. సహాయక చర్యల కోసం ఇరిగేషన్, సివిల్ సప్లైస్, మెడికల్, విద్యుత్ శాఖల సిబ్బందిని సిద్ధం చేసింది.

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు: మంత్రి నాదెండ్ల



**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 27 :** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలందించేందుకు పౌర సరఫరాల శాఖ సిద్ధమైందని ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానిం చారు. ఏపీవ్యాప్తంగా 12 జిల్లాల్లో తుపాను ప్రభావం అత్యధికంగా ఉందని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, విజయ నగరం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, వెస్ట్ గోదావ రి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాల్లో రేపు(మంగ ళవారం) ఉదయం 9 గంటల నుంచి రేషన్ షాపుల్లో నిత్యావసరాల సరుకులు అందజేస్తామని వెల్లడించారు మంత్రి నాదెండ్ల మనోహర్. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పౌర సరఫరాలశాఖ అందించే సేవలకు సిద్ధంగా ఉందని వివరించారు. 12జిల్లాల్లో 14,145...రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. 7లక్షలమంది లబ్ధిదారులకు ఉపయోగపడేలా నిత్యావసరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. విద్యుత్ సరఫరా లేని ప్రాంతాల్లో జనరేటర్స్ అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పుకొచ్చారు మంత్రి నాదెండ్ల మనోహర్.జనరేటర్స్‌కు అవసరమైన డీజిల్, కిరోసిన్ కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. 12 జిల్లాల్లో 626 పెట్రోల్, డీజిల్ ఆయిల్ కంపెనీ అవుట్‌లెట్లు ఉన్నాయని వివరించారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా ఉండేందుకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి 3,543 లీటర్ల పెట్రోల్, డీజిల్‌ని అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతలకు 30,000 టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని... వీటిని వినియోగించుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.

## అధికారులకు డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు





**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 27 :** మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనున్న నేపథ్యంలో జిల్లా అధికారులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.జిల్లా పరిధిలోని 12 మండలాల పరిధిలో తుపాను ప్రభావం ఉండనున్న క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, వృద్ధులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. ఆంబులెన్సులు, అత్యవసర సర్వీసులు సిద్ధం చేసుకోవాలని, ఆసుపత్రుల్లో బెడ్ల సంఖ్య పెంచుకోవాలని సూచనలు చేశారు. మండలాల వారీగా కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి సమాచారం కోసం అత్యవసర ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. మొంథా తుపాను ప్రభావం కాకినాడ జిల్లా పరిధిలోని 12 మండలాలపై ఉండనున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరికల ద్వారా తెలుస్తోందని. మంగళవారం కాకినాడ పరిసరాల్లో తీరం దాటే అవకాశం ఉందని ఆయన అయన అన్నారు. తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని. తుపానును ఎదుర్కొనేందుకు ప్రభావిత మండలాల పరిధిలో యంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉండాలన్నారు. ముందస్తు రక్షణ

2లో

## రంగంలోకి ఆమ్రపాలి..

**కృష్ణా జిల్లా, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 27 :** మొంథా తుపాన్ ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నారు. తుపాన్ నేపథ్యంలో అప్రమత్తమైన మంత్రులు, అధికారులు.. ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇక మొంథా తుపాన్ నేపథ్యంలో కృష్ణా జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి.. వెంటనే రంగంలోకి దిగారు. ఆమ్రపాలి రాకతో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. జిల్లాకు వచ్చిన మరుక్షణమే ఫీల్డ్ విజిట్‌తో అధికారులను పరుగులు పెట్టించారు ఆమ్రపాలి. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఆమ్రపాలికి జాయింట్ కలెక్టర్ నవీన్ వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని ఈ సందర్భంగా అధికారుల కు ఆర్డర్స్ పాస్ చేశారు. ఇక మంగినపూడి బీచ్ లోకి ఎవ్వరినీ వెళ్లనీయ వద్దని స్పెషల్ ఆఫీసర్

2లో



## మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు



**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 27 :** మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు మంత్రి నారా లోకేష్. ప్రస్తుత సమాచారం ప్రకారం కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. అవసరమైతే కూటమి పార్టీలకు చెందిన కేడర్ ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆజ్ఞాపించారు. తుపాను ప్రభావిత తీరప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజల

2లో

## ఫ్లాష్ ఫ్లడ్స్‌కు ఛాన్స్

**విశాఖపట్నం, క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 27 :** నైరుతి- ఆగ్నేయ బంగాళాఖాతాలను ఆనుకుని మొంథా తుపాన్ వేగంగా కదులుతోంది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఏపీలో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఆరు రాయలసీమ జిల్లాల్లో, మూడు కోస్తా జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొంది. అలాగే ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, కర్నూల్, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉన్నట్లు వెల్లడించింది. తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని స్పష్టం చేసింది. అన్ని పోర్టుల్లో ఒకటో నెంబర్ హెచ్చరిక కొనసాగుతోందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే ఏపీలోని పలు

# అధికారులకు డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు

చర్యలు భాగంగా తీర ప్రాంత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అయితే ఇప్పటికే 260 పునరావాస కేంద్రాలను గుర్తించినట్టు అధికారులు పవన్ కల్యాణ్‌కు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంతో పాటు కాకినాడ జిల్లావ్యాప్తంగా ఇప్పటికే 142 మంది గర్భిణులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు.

వారికి అవసరం అయిన పౌష్టికాహారం, వైద్య సాయం అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసిన విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని. తుపాను పట్ల ప్రజల్లో భయాందోళనలు లేకుండా గ్రామాల్లో మైకుల ద్వారా తుపాను ప్రభావం, తీసుకుంటున్న సహాయక చర్యలను వివరించాలని పవన్ కల్యాణ్ సూచించారు. గజ ఈతగాళ్లను తీర ప్రాంతంతో పాటు లోతట్టు ప్రాంతాలు, వాగుల వద్ద సిద్ధంగా ఉంచాలని. గాలుల తీవ్రతకు విద్యుత్ స్తంభాలు నేల కూలే అవకాశం ఉందని. తక్షణం వాటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బ తినే అవకాశం ఉన్నందున అత్యవసర పరిస్థితుల్లో యంత్రాంగం శాటిలైట్ ఫోన్ల ద్వారా సమాచారం చేరవేయాలన్నారు

అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలి

తుపాను ప్రభావం ఉన్న అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్లు, వీర్వోలు అందుబాటులో ఉండాలి. పోలీసులు.. ముంపు ప్రాంతాల్లో భద్రత చర్యల పర్యవేక్షణ పెంచాలి. పునరావాస కేంద్రాలకు వెళ్లే ప్రజల ఇళ్లకు సైతం భద్రత కల్పించాలి. ప్రజలు ఇళ్లలో లేని సమయంలో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలతో ప్రత్యేక భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఏలేరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి. బలహీనంగా ఉన్న చెరువులు, వాగులు, కుంటల గట్లను గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవాలి. గండ్లు పడితే పూడ్చేందుకు వీలుగా ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

తుపాను తీవ్రత ఉన్నందున మత్స్యకార గ్రామాలను మత్స్యశాఖ అధికారులు అప్రమత్తం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా కట్టడి చేయాలని.. మత్స్యకారుల బోట్లు దెబ్బ తినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని.. కూరగాయలు, నిత్యవసర సరకుల సరఫరాకు అడ్డంకులు లేకుండా మార్కెటింగ్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

కాకినాడ జిల్లాకు రూ. కోటి అత్యవసర నిధి తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అత్యవసర సాయం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ. 19 కోట్ల విడుదల చేసిందని. అందులో కాకినాడ జిల్లాకు కోటి రూపాయిలు కేటాయిస్తున్నట్టు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో సౌకర్యాల కల్పన, ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, ఇళ్లు కూలడం, దెబ్బ తినడం వంటి సంఘటనలు జరిగితే తక్షణ సాయం చేయడం వంటి చర్యలు తీసుకోవాల"ని దిశానిర్దేశం చేశారు.

# మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు

కోసం ముందస్తుగా సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఆయా శిబిరాల్లోని నిరాశ్రయులకు అవసరమైన ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు మంత్రి నారా లోకేష్.భారీ వర్షాల కారణంగా ఎలాంటి అంటురోగాలు ప్రబలకుండా వైద్యా, ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర వైద్యసేవల కోసం అంబులెన్స్‌లు, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఆ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆజ్ఞాపించారు. కమ్యూనికేషన్ సమస్యలు తలెత్తకుండా సెల్‌ఫోన్ ఆపరేటర్లు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు మంత్రి నారా లోకేష్.

భారీవర్షాల కారణంగా చెరువు కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలు, యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పంటపొలాల్లో నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున ఆయిల్ మోటార్లు సిద్ధంగా ఉంచుకోవాలని మార్గనిర్దేశం చేశారు. మొంథా తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను బాధితులకు ఎలాంటి సాయం అవసరమైన వెంటనే స్పందించేందుకు యంత్రాంగం 24 గంటలు సిద్ధంగా ఉండాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు.

# రంగంలోకి ఆమ్రపాలి..

ఆదేశించారు. ఈరోజు (సోమవారం) మధ్యాహ్నం మచిలీపట్నం మంగినపూడి బీచ్‌ను ఆమ్రపాలి సందర్శించారు. బీచ్ వద్ద నెలకొన్న తాజా పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సముద్రంలో అలల ఉధృతి అధికంగా ఉండటంతో బీచ్‌లోకి ఎవ్వరినీ అనుమతించవద్దని స్పష్టం చేశారు. పోలీస్, మెరైన్ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ప్రత్యేక అధికారి ఆమ్రపాలి ఆదేశించారు.

కాగా.. మొంథా తుపాన్ ప్రభావిత జిల్లాలకు ప్రభుత్వం.. ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. వర్షాలు తగ్గే వరకు రిలీఫ్ రిహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్స్‌ను సర్కార్ ఆదేశించింది.

# ఫ్లాష్ ఫ్లడ్స్‌కు ఛాన్స్

జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లను ప్రకటించింది వాతావరణ శాఖ.

రెడ్ అలర్ట్ జిల్లాలు..

విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆరెంజ్ అలర్ట్ జిల్లాలు..

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, నంద్యాల, వైఎస్సార్, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు

ఎల్లో అలర్ట్ జిల్లాలు..

కర్నూలు, అనంతపురం, సత్యసాయి

రేపు (మంగళవారం) రెడ్ అలర్ట్ జిల్లాలు..

శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలు.

రేపు ఆరెంజ్ అలర్ట్ జిల్లాలు..

నెల్లూరు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి

రేపు ఎల్లో అలర్ట్ జిల్లాలు..

కర్నూల్, అనంతపురం, సత్యసాయి, చిత్తూరు

# వేటపాలెం మండలంలో తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ





**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం**బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం: మోంతా తుఫానుతో తీవ్ర ప్రభావానికి గురయ్యే ప్రాంతంగా గుర్తింపు పొందిన వేటపాలెం మండలంలోని కటారిపాలెం గ్రామ సమీపంలోని ఎస్టీ కాలనీ ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై జనార్ధన్ గారు, చీరాల రూరల్ సీఐ శేషగిరి రావు గారు పాల్గొన్నారు. తుఫాను కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, మానవతా దృక్పథంతో ఆహార పదార్థాలు, తాగునీరు, బియ్యం, నూనె, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ శేషగిరి రావు మాట్లాడుతూ %–% "ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించేవరకు ప్రజలు ఇంట్లోనే ఉండాలని, తీరప్రాంతాలకు వెళ్లవద్దని" విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులు పోలీసులు చూపిన సేవాభావానికి కృతజ్ఞతలు తెలిపారు. తుఫాను సమయంలో ప్రజల అవసరాలను తీర్చడంలో స్థానిక పోలీసులు తీసుకున్న చర్యలు ప్రశంసనీయమని పలువురు గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు

# అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

## పడిపూజకు 25,000 వేలు రూపాయలు విరాళం

**గోకవరం అక్టోబర్ 27: క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** కోరుకొండ గ్రామంలోని శ్రీ రుక్మిణి సమేత పాండు రంగస్వామి ఆలయం వద్ద ఆదివారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుకి ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. పడిపూజ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 25,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, విదేశాల నుంచి మనదేశంలోకి దుర్మార్గులు చొరబడి హిందువులను నాశనం చేయడానికి కుట్రలు చేస్తున్నారని, వీటిని మనమందరం సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మన ధర్మాన్ని పరి రక్షించుకోవడానికి కలిసికట్టుగా నిలబడాలన్నారు. ఆలయాల అభివృద్ధికి, హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ నంది అవార్డు అందుకున్న గుంజ గంగారావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు సినీ ఫీల్డ్ స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ ఫౌండర్ కె.వై. గిరిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోల్డెన్ నంది అవార్డును ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు చేతుల మీదగా ఆదివారం సాయంత్రం అందుకున్నారు . కరోనా సమయంలో జబర్దస్త్ ఆర్టిస్టులను, సినీ ఆర్టిస్టులను గంగారావు వెన్ను దన్నుగా నిలిచి తనకున్న దాంట్లో ఆర్థికంగా సామాజిక సేవతో ఆదుకున్నారు . ఈ మంచి మనసు చూసిన జబర్దస్త్ టీం, సినీ ఆర్టిస్టుల టీం గంగారావుకు నంది అవార్డు రావడానికి కారణమయ్యింది . ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు నన్ను ప్రత్యేకంగా గుర్తుంచుకొని పిలిపించి అవార్డు ఇవ్వటం మర్చిపోలేనని పెదకూరపాడు నియోజకవర్గానికి, బెల్లంకొండ మండలానికి ఈ అవార్డు అంకితం చేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో జబర్దస్త్ చిట్టిబాబు, అజయ్ ఘోష్, సమీర్, చారు తదితరులు పాల్గొన్నారు

# వేటపాలెం బాపయ్య నగర్‌లో కార్తీక మాస తొలి సోమవారం పూజా కార్యక్రమం వైభవంగా



**వేటపాలెం క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**బాపట్ల జిల్లా, వేటపాలెం: కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా వేటపాలెం బాపయ్య నగర్‌లోని శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి రుద్రాభిషేకం, నవగ్రహ పూజ, లక్ష్మీదేవి హోమం, సూర్య హోమం వంటి శ్రీవైభవమైన పూజలు జరిగాయి. భక్తులంతా పాల్గొని ఆలయ పరిసరాలను మంత్రోచ్చారణలతో



నింపా రు.పూజా కార్యక్రమంలో దంపతులుగా దొగుపర్తి బాల భాస్కరరావు – భాగ్యలక్ష్మి, దొగుపర్తి రాజేష్ – సత్యవతి, శ్రీనివా సరావు – పద్మావతి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పూజారి శ్రీనివాసరావు మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.తరువాత తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి పరవశంతో అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అచ్చంపేట మండల నాయకులు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** ముంచుకొస్తున్న తుఫాను పట్ల అచ్చంపేట మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎంపీపీ స్వర్ణమ్మ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు సోమవారం అన్నారు . నదీ పరివాహక ప్రాంతాలలోనే లంకల్లో ఉన్న పశువులకు గొర్రెలకు రక్షణ కల్పించాలని సమీక్ష నిర్వహించారు . మండలంలో ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు . మండల అధికారులు అంతా ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు బీసీ చైర్మన్ పసుపులేటి పాపిరెడ్డి, తాడువాయి సర్పంచ్ మంత్రు నాయక్, బాణావత్ బాలు నాయక్, బాణావత్ గంగారాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# అన్నం పరబ్రహ్మా స్వరూపం మారెళ్ళ వీరాంజనేయులు (స్వామి)





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆస్తులు ఎన్ని ఉన్నా జానెడు పొట్ట నిండక పోతే ఆస్తులన్నీ శూన్యం అని, అందుకే ప్రతి మానవుడు అన్నంను పరబ్రహ్మ స్వరూపంగా చూడాలని , సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ వీరాంజనేయులు (స్వామి) సోమవారం అన్నారు . భరతమాత అన్నప్రసాద వితరణ పథకం ద్వారా దాతల సహకారంతో నిరుపేదల ఆకలి తీర్చటం అభినందనీయం అని తెలిపారు . పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 737 వ రోజు ఇద్దరు దాతల సహకారంతో 40 నిరుపేద రోగులకు బోజన ప్యాకెట్లను పంపిణీ చేయటం జరిగింది. సోమవారం మధ్యాహ్నం 1 గంటకు,సత్తెనపల్లి పట్టణంలోని విశ్రాంత ప్రిన్సిపాల్ ఎమ్.వి.ఎల్ నరసింహారావు జన్మదిన సందర్భంగా ఆయన ఆర్ధిక సహాయంతో 30 మందికి నరసింహారావు దంపతుల చేతులమీదుగా భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు.మరో దాత పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బుడగాల సుబ్బారావు జన్మదిన సందర్భంగా సుబ్బారావు ఆర్ధిక సహాయంతో మరో 10 మందికి ఆయన చేతులమీదుగా భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారులి ఈ కార్యక్రమంలో పిజియో థెరపీ డాక్టర్ కరుణాకర్,సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కో క్లస్టర్ జింకా లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పని ఉంటేనే ప్రజలు బయటకు రావాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,

## ప్రజలకు ప్రభుత్వము అండగా ఉంటుంది –చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య





**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**చీరాల,అక్టోబర్ 27 : రాబోయే రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని ఏమైనా అత్యవసర పని ఉంటేనే ఇండ్ల నుండి ప్రజలు బయటకు రావాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు సోమవారం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల లో బాగంగా చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, చీరాల నియోజకవర్గం ఎమ్మెల్యే యం. మాల కొండయ్య తో కలసి మున్సిపల్ కార్యాలయాన్ని, మున్సిపాలిటీ పరిధిలోని 31 వ వార్డు రోశయ్య కాలనీ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దండుపాలెం వద్ద లోతట్టు ప్రాంతంలో ఉన్న నీటిని మోటార్ ద్వారా తొలగించే ప్రాంతాన్ని, వైకుంఠ పురం గ్రామం నందు ఉన్న రేషన్ షాప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ రాబోయే రెండు రోజులు జిల్లా లో భారీ గా ఈదురుగాలులు తో కూడిన భారీ వర్షం కురుస్తాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పని ఉంటేనే ఇండ్ల నుండి బయటకు రావాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

మున్సిపాలిటీ పరిధిలో లోతట్టు ప్రాంతంలో ఉన్న రోశయ్య కాలనీలో నీరు నిలువున్న ప్రాంతాన్ని, నీటిని మోటార్ల ద్వారా తొలగిస్తున్న ప్రాంతాన్ని సంబంధించిన ప్రజలందరూ మీ ప్రతి ముఖ్యమైన వ్యాల్యూ కలిగిన వస్తువులను తీసుకొని రిలీఫ్ కేంద్రాల్లో ఉండాలని సూచించారు. రోశయ్య కాలానికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అధికారుల కు సహకరించాలన్నారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆరోగ్య కేంద్రాల లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని,సూచించారు.

# గౌతమ్ రెడ్డి దంపతులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు..!



**క్రైం కౌంటర్ వెల్దుర్తి** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు గౌతమ్ రెడ్డి, కోడలు తేజస్విని రెడ్డిలను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. సోమవారం స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న సువిశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, నవ దంపతులకు పుష్పగుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అశేషంగా తరలివచ్చిన శ్రేణుల జన సంద్రోహానికి అభివాదం చేసిన చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి దంపతులకు ఆశీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు

# తుఫాను పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి తాసిల్దార్ ఎన్. ధనలక్ష్మి




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెదకూరపాడు మండల తాసిల్దార్ ఎన్. ధనలక్ష్మి గత శనివారం నుండి మండల ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు . మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రెవిన్యూ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు సోమవారం తెలిపారు . ముందుగానే నిత్యవసర సరుకులు సమకూర్చుకుని జాగ్రత్తగా ఉండాలని అన్నారు . తుఫాను దృష్ట్యా బయటకు రావద్దని చెప్పారు . తుఫాన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు, రెవెన్యూ సిబ్బందికి తెలియజేయాలన్నారు .

## న్యామతుల్లా మాస్టారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** హెల్ప్ ఫౌండేషన్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం, మరియు హెల్ప్ ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు న్యామతుల్లా మాస్టర్ పెదకూరపాడు మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో ఎం.పి . ఎస్ . హెచ్ . డబ్ల్యు స్కూల్లో స్కూల్ గ్రేడ్ టీచరుగా మాస్టారు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకున్న క్రమశిక్షణ, గౌరవం, అంకితభావంతో పనిచేసే ఆయన విధేయతకు అవార్డు రావడం పెదకూరపాడు మండలానికి గర్వకారణం అని పలువురు ఉపాధ్యాయులు మండల వ్యాప్తంగా పేర్కొన్నారు ఈ సందర్భంగా మాస్టారికి శుభాకాంక్షలు తెలియజేశారు

## మద్యం తాగి వాహనం నడిపితే లైసెన్స్, ఆధార్ రద్దు చేయాలి భానుప్రకాష్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** దశాబ్దాలు గడుస్తున్నాయి. ప్రభుత్వాలు, నాయకులు మారుతున్నారు.. కానీ అవే శాసనాలు. ప్రజల బలహీనతలు, నిర్లక్ష్యం వల్ల సమాజ దుస్థితి ఇంకా ఇంకా పెరుగుతుందని మాగులూరి ఫౌండేషన్ అధినేత ఎన్ఆర్ఐ టిడిపి సమన్వయకర్త మాగులూరి భాను ప్రకాష్ అన్నారు కొందరి వ్యసనం, నిర్లక్ష్యం వలన రోజూ వందలాది అమాయకుల జీవితాలు బలవుతున్నాయని మద్యం తాగటం మనిషి బలహీనత.. ఈ బలహీనతను ఆసరాగా చేసుకొని మారుమూల గ్రామాల నుండి, పట్టణాల వరకూ దళారీ వ్యవస్థ యథేచ్ఛగా అక్రమ సంపాదన కోసం బెల్ట్ షాపులు నడుపుతూ, కమీషన్లు పంచుతూ... ఒక ఆటవిక సంస్కృతితో బతుకుతున్నారన్నారు. మద్యం తాగి క్షణికావేశంలో నిర్ణయాలుం మత్తులో కుటుంబ, పిల్లల భాద్యత మరిచి యథేచ్ఛగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈనాడు తాగి వాహనం నడిపే వారిలో సగం మంది యువత, విద్యావంతులే.. గ్రామాలలో పేద, బలహీన వర్గాల, చదువులేని ప్రజల అవసరాన్ని, బలహీనతను ఎరగా పార్టీలు, అవినీతిపరులు అడ్డుపెట్టుకొని బ్రతుకుతున్నారు. తాగుడుకు బానిసై తమ కుటుంబ సభ్యుల కష్టార్జితాన్ని కూడా మద్యం కోసం తగలేస్తూ వాహనాలు నడిపి సమాజ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి వాహన, డ్రైవింగ్ లైసెన్స్ సంవత్సర కాలం రద్దు చేసి కఠినంగా శిక్ష చాలన్నారు

## చంద్రబాబుకు స్వాగతం పలికిన కొమ్మాలపాటి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంనికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలియజేశారు దీనికి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు

## స్కూళ్లకు రేపు సెలవు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.** ఈ నెల 28 తేదీన జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు,
అంగన్‌వాడీ పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు.మొంత తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు,కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 28తేదీ సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## దారి దోపిడీకి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టు.. ఎస్సై పవన్ కుమార్



**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** మారణ ఆయుధాలు చూపించి దారిదోపిడికి పాల్పడి , ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న గోకవరం గ్రామం మరియు మండలంకి చెందినా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచడం జరిగిందని ఎస్ఐ పవన్ కుమార్ ముద్దాయిల వివరాలు తెలిపారు గోకవరం గ్రామానికి చెందిన నల్లంశెట్టి రాజేశ్ (23) , లింగంపల్లి శివ మోహన్ (అలియాస్) శివ వయస్సు (30 ) 3) తుమ్మల అరవింద స్వామి (అలియాస్)అరవింధ్ (30) ముగ్గురు ముద్దాయిలను రిమాండ్ కు తరలించారు ఈ సందర్భంగా గోకవరం సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా మండలంలో ప్రజలను ఇబ్బంది పెట్టిన , ప్రజాశాంతికి భంగం కలిగించిన చట్టపరం గా చర్యలు తీసుకొని రౌడీ షీట్ లు ఓపెన్ చేయడం జరుగుతుందని దొంగతనాలు, దారి దోపిడీలు, జూదాలు జోలికి పోతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పవన్ కుమార్ హెచ్చరించారు

## తోకాడ శివాలయం ఆలయానికి కంబాల లక్ష రూపాయలు విరాళం



**గోకవరం అక్టోబర్ 27 : క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** రాజానగరం మండలం తోకాడ గ్రామంలోని శివాలయం ఆలయానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని సోమవారం కమిటీ సభ్యులకు అందజేసారు. తోకాడ గ్రామంలోని శివాలయం ఆలయ శంకుస్థాపనకు గతంలో కంబాల శ్రీనివాసరావు వెళ్లారు. అప్పటిలో ఆలయ నిర్మాణానికి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. అప్పటిలో లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. దీనిలో భాగంగా కమిటీ సభ్యులు వేగిసెట్టి చక్రం, సత్తిబాబు, దుర్గారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావు వద్దకు రాగ లక్ష రూపాయలు విరాళం చెక్ ను సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తన తండ్రే తనకు దైవం. కనికెళ్ళ బుజ్జి



**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 27.** తనకు జన్మ నిచ్చి, పెంచి, ప్రయోజకుడిని చేసిన తన తండ్రి తనకు దైవం తో సమానమని బలభద్రపురం కనికెళ్ళ బుజ్జి తెలిపారు.బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం కు చెందిన కనికెళ్ళ పెద్ద అబ్బులు వర్ధంతి సందర్బంగా వారి కుమారుడు బుజ్జి ఈ రోజు కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు.ఈ సందర్బంగా బుజ్జి మాట్లాడుతూ తమకు చిన్ననాటి నుండి ఏ లోటు లేకుండా పెంచి, మమ్మల్ని ప్రయోజకులను చేసిన మా తండ్రి కి ఏమిచ్చి ఋణం తీర్చుకోగలం అని అన్నారు.ట్రస్ట్ చైర్మన్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కన్నవారిని ఇంట్లో భారం అని ఆశ్రమం లలో చేర్పిస్తున్న ఈ రోజుల లో బుజ్జి తన తండ్రి పేరుతో సేవా కార్యక్రమంలు చేయడం గొప్ప విషయం అన్నారు.ఈ సందర్బంగా ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని పెద్ద అబ్బులు ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు. ఈ సందర్బంగా పెద్ద అబ్బులు ఆత్మ శాంతి కోరుతూ కృష్ణా రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## గంగారావు కు గోల్డెన్ నంది అవార్డు

### కరోన టయంలో బెస్ట్ సోషల్ యాక్టివిటి గా గుర్తింపు అవార్డు అందుకున్నందు నాకు చాలా సంతోషంగా ఉంది




**(క్రైమ్ కౌంటర్ )(నాయక్) (బెల్లంకొండ )**మండలంస్వాతి ఆర్ట్స్ క్రియేషన్స్ గెల్డెన్ శ్రీన్ అవార్డ్ పౌన్డర్ చైర్మన్ గిరిరాజు గోల్డెన్ అవార్డ్ నిర్వచగా డైరెక్టర్ రేలంగి నరసింహారావు చేతుల మీదుగా బెల్లంకొండ మండల బి సి సెల్ల్ అధ్యక్షుడు గుంజా గంగారావు గోల్డెన్ నంది అవార్డు అందుకున్నారుసోషల్ యాక్టవిటి సందర్భంగాఈ కార్యక్రమంలో జబర్దస్త్ చిట్టి బాబు కె వై గిరిరాజు అజయ్ గోష్ సమీర్ మరియు జాను గారు వీళ్ళు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుగతంలో నేను కరోన టయంలో సోషల్ యాక్టవిటి సందర్భంగా సినీ జబర్దస్త్ ఆరిస్టిలకి నేను అందించిన సహాయం చూసి నన్ను గుర్తు ఉంచుకొని నాకి ఈ అవార్డ్ అందిచారు బహుమతి పురస్కార గోల్డ్ నంది అవార్డు..అవార్డ్ అందుకోవడం నా చాలా ఆనందంగా ఉంది గంగారావు బి సి సెల్ల్ అధ్యక్షుడు
.

## చంద్రబాబుకు సెండ్ ఆఫ్ పలికిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై తిరుగు ప్రయాణంలో హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా చంద్రబాబుకు నియోజకవర్గ పరిస్థితులు గురించి భాష్యం చంద్రబాబుకు వివరించారు బెల్లంకొండ అమరావతి రోడ్డుకు నిధులు కేటాయించినందుకు నియోజకవర్గ ప్రజల తరుపు నుండి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు చంద్రబాబు పర్యటనలో ఎలాంటి అవాంతర సంఘటనలు జరగకుండా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిశుక్ల, జిల్లా ఎస్పీ కృష్ణారావు విధులు నిర్వహించారు

## మట్కా బీటర్లు అరెస్టు నగదు స్వాధీనం.!!



**పెద్దవడుగూరు అక్టోబర్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్ సిరాము రిపోర్టర్)**రాబడిన సమాచారం పై నేను నా సిబ్బందితో పాటు క్రిష్టిపాడు గ్రామంలో ఆన్లైన్ మట్కా ఆడుతున్న 1.రషీద్, మరియు ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారివద్ద వద్ద నుండి 15,120/- నగదు మరియు మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినాము. గ్రామాలలో ఎక్కడైనా మట్కా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే 9440796826 నెంబర్ కు సమాచారం అందించగలరని పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు తెలియజేశారు.

## 8,140 హెక్టార్లలో పంటలు నష్టం

### ప్రాథమికంగా గుర్తించిన వ్యవసాయశాఖ

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 27 : బంగళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో 8,140.18 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. జిల్లాలోని 21 మండలాల పరిధిలోని 159 గ్రామాలకు చెందిన 9,312 మంది రైతులకు చెందిన పంటలు దెబ్బతిన్నట్లు ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. ఇంకా వర్షం వీడకపోవడంతో పంట నష్టాలు ఇంకా పెరిగే అవకాశం ఉంది. పెద్దారవీడు మండలంలో 13 గ్రామాలకు చెందిన 1,309 మంది రైతులు, మార్కాపురం మండలంలో 15 గ్రామాలకు చెందిన 3,260 మంది, తర్లుబాడు మండలంలో 13 గ్రామాలకు చెందిన 99 మంది, కంభం మండలంలో రెండు గ్రామాలకు చెందిన 30 మందిరైతులు, అర్ధవీడు మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన 55 మంది రైతులు, మర్రిపూడి మండలంలో 18 గ్రామాలకు చెందిన 420 మంది రైతులు, పొదిలి మండలంలో 27 గ్రామాలకు చెందిన 185 మంది రైతులు, దర్శి మండలంలో ఐదు గ్రామాలకు చెందిన 228 మంది రైతులు, కొనకనమిట్ల మండలంలో మూడు గ్రామాలకు చెందిన 258 మంది రైతులు, దొనకొండ మండలంలో ఐదు గ్రామాలకు చెందిన 389 మంది రైతులకు చెందిన పలు రకాల పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. మొత్తమ్మీద పత్తి 6,178 హెక్టార్లు, మొక్కజొన్న 124.06 హెక్టార్లు, సజ్జ 771.40 హెక్టార్లు, జొన్న 5.42 హెక్టార్లు, వేరుశనగ 9.7 హెక్టార్లలో వర్షాలకు పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.